

డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డికి ధ్రువపత్రం అందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- డీసీసీబీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు

నల్లగొండ, జులై 1: రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర సహకార కార్యాలయంలో కొత్త డీసీసీబీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డీసీసీబీ అధ్యక్షుడిగా కుంభం శ్రీనివాస్‌రెడ్డికి రైతులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రైతు రాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. డీసీసీబీ ద్వారా గతంలో వెయ్యికోట్ల విద్యా రుణాలు ఇచ్చారని, ఇప్పుడు దానిని అధిగమించాలని సూచించారు. ఆగస్టు 15 నుంచి రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం ఆదేశించారని, రాష్ట్రంలో రూ.32వేల కోట్ల రైతు రుణమాఫీ చేయనున్నామని అన్నారు. వచ్చే నాలుగున్నరేళ్లలో రైతులకు అండగా ఉంటామన్నారు. అనంతరం డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. జిల్లా మంత్రుల సహకారంతో రైతులకు సేవలందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ అధ్యక్షుడు బొల్ల వెంకట్రెడ్డి, డీసీసీబీ సీఈఓ శంకర్రావు, ఎన్నికల నిర్వహకులు, డీసీఓ కిరణ్‌కుమార్, పాశం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా అధ్యక్షుడి ఎన్నిక

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్‌గా మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా పనిచేసిన గొంగిడి మహేందర్ రెడ్డిపై గత నెల 28న పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో డీసీఓ ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా సోమవారం స్థానిక డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక జరిగింది. మొత్తం 19 మంది డైరెక్టర్లకు గాను 15 మంది హాజరయ్యారు. కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్ ప్రకటించారు. అనంతరం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు.

బీట్‌మార్కెట్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

నల్లగొండ రూరల్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీట్ మార్కెట్‌లో రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సబ్‌స్టేషన్‌తో 15 వేల కుటుంబాలు లోఓల్టేజీ సమస్యను అధిగమిస్తాయన్నారు. రెండు నెలల్లో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజినీర్లను ఆదేశించారు. రాబోయే రోజుల్లో పట్టణంలో మరో మూడు సబ్‌స్టేషన్లకు ప్రతిపాదనలు సిద్ధి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ కాలనీ వద్ద అన్ని వసుతులతో మల్టీ పర్పస్ హాస్టల్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, ఆర్డీఓ రవి పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రజావాణి నిర్వహించాలి

- 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 1 : ప్రజా సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారం కావాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, అందుకే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగించినట్లు తెలిపారు. వచ్చే సోమవారం నుంచి జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందన్నారు. విద్య, వైద్యం అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో 15 రోజుల్లో ఫిర్యాదులు పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయికి రావాలని సూచించారు. భూములు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు మండల స్థాయిలోనే సమర్పించాలని సూచించారు. సోమవారం 16 రెవెన్యూ, మరో 16 ఇతర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : పూర్ణచందర్

మిర్యాలగూడ/మాడ్గులపల్లి : ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ, మాడ్గులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో ముఖ్యంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని, ఆయా శాఖల అధికారులు గ్రామస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. చిన్న సమస్యలకు సైతం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రాకుండా మండలాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలోనే పరిష్కరించాలన్నారు. మిర్యాలగూడ మండలంలోని మొత్తం 22 దరఖాస్తులు, దామరచర్ల మండలంలో 36 దరఖాస్తులు, వేములపల్లిలో 27, అడవిదేవులపల్లిలో 107, మాడ్గులపల్లిలో ఐదు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, తాసీల్దార్ హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, మాడ్గులపల్లిలో ఎంపీడీఓ తిరుమలస్వామి, తాసీల్దార్ పద్మ, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

తిప్పర్తి/త్రిపురారం : గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు ఆదేశించారు. సోమవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో, త్రిపురారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు వానకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భూమన్న, తాసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ జానయ్య, త్రిపురారంలో ఎంపీడీఓ విజయకుమారి, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ గాజుల ప్రమీల, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రజావాణిలో ఫిర్యాదులను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నకిరేకల్ నియోజకవర్గంలో 150 దరఖాస్తులు

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవ్గ పరిధిలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 150 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నార్కట్‌పల్లిలో కలెక్టర్ నారాయణరెడ్డి, కట్టంగూర్, కేతేపల్లిలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, నకిరేకల్, చిట్యాల మండలాల్లో ప్రత్యేకాధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నకిరేకల్‌లో 45, నార్కట్‌పల్లిలో 32, కట్టంగూర్‌లో 22, కేతేపల్లిలో 19, చిట్యాలలో 32 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రయాల్లో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, మండలాల ప్రత్యేకాధికారులు విజయేందర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తాసీల్దార్లు మధుసూదన్‌రెడ్డి, జమీరుద్దిన్, కృష్ణ, ఎంపీడీఓలు పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రావు, జయలక్ష్మి, కట్టంగూర్ డిప్యూటీ తాసీల్దార్ సుకన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : అదనపుకలెక్టర్ శ్రీనివాస్

తిరుమలగిరి(సాగర్), జూలై 1: ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జేసీ శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న ధరణి, భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మండల స్థాయిలో పరిష్కారం కాని దరఖాస్తులను జిల్లా అధికారులకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, ఎంపీడీఓ రమేశ్, తాసీల్దార్ నాగమణి, ఎంపీఓ భిక్షం, అధికారులు పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రామయ్య తెలిపారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలపైనే దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఏఓ అమర్, ఏపీఎం హరి, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జి.చిన్న మునయ్య తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో..

కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దేవరకొండ మండలంలో 116, కొండమల్లేపలి 60, చందంపేట 251, నేరేడుగొమ్ములో 102, గుండ్లపల్లి 63, చింతపల్లి 83, పీఏపల్లి మండలంలో 42 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు రాంరెడ్డి, లక్ష్మి, ప్రత్యేకాధికారులు ఎస్.ద్వారక, సక్కుబాయి, తాసీల్దార్లు అనూరాధ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గంలో..

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనుముల మండలంలో 29, త్రిపురారంలో 35, నిడమనూరులో 48, పెద్దవూరలో 35, తిరుమలగిరి సాగర్‌లో 8, గుర్రంపోడు మండలంలోలో 42 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, తాసీల్దార్లు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని బాధితుల నుంచి దరకాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

తిప్పర్తి : ప్రజావాణిలో పాల్గొని మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణ చందర్‌రావు

కట్టంగూరు : ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు

చౌటుప్పల్ : ఉపాధ్యాయురాలు పద్మావతి దంపతులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జూలై 1 : అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృతి పవిత్రమైనదని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన తెలుగు ఉపాధ్యాయురాలు పద్మావతి సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మావతి దంపతులను సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ చింతల సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యులు దైవ సమానులు

చౌటుప్పల్ రూరల్ : ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు దైవంతో సమానమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని వైద్యులను సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, డాక్టర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ సప్తాహాన్ని విజయవంతం చేయండి'

భూదాన్ పోచంపల్లి, జూలై 1 : పట్టణంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 7నుంచి 13వరకు ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంలో నిర్వహించే ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ సప్తాహంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సత్సంగ మండలి అధ్యక్ష, కార్యదర్శులు బల్లదుర్వాసులు, గుర్రం కృష్ణ కోరారు. మార్కండేశ్వర దేవాలయంలో సోమవారం సప్తాహం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వేదాంత జ్ఞానరత్న పూజ్య బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ ఆధ్యాత్మిక ధార్మిక ఉపన్యాసాలు చేస్తారని తెలిపారు. నిత్యం సాయంత్రం 7నుంచి 8:30 గంటల వరకు భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తియోగంపై ప్రవచనాలు నిర్వహించబడునని తెలిపారు. సత్సంగ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రుద్ర పాండురంగం శాస్త్రి, గౌరవ సలహాదారుడు సీత శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశం, ఉపాధ్యక్షుడు సకినాల నాగయ్య, సహాయ కార్యదర్శి తడక ఆంజనేయులు, కోశాధికారి నరహరి పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జులై 1 : ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ప్రజవాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డివిజన్, మండల స్థాయిలో ప్రజలు వివిధ సమస్యలపై చేసుకున్న దరఖాస్తుల్లో పరిష్కారం కాని వాటిని సంబంధిత దరఖాస్తుదారుడికి ఎందుకు చేయలేకపోయామో వివరాలు తెలుపాలన్నారు. వానకాలం సీజన్ మొదలైనందున వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం రైతులకు అదుబాటులో ఉండాలని సూచించారు. 107 మంది వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకోగా అత్యధికంగా రెవెన్యూ శాఖకు 67, డీపీఓ 6, ఇరిగేషన్ 5, ఇతర శాఖలకు మిగతా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్డీఓ మధుసూన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని ప్రజావాణిలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు దరాఖాస్తు అందిస్తున్న దివ్యాంగురాలు పద్మ

ఆర్థికసాయం ఇప్పించండి..

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట శివారులో ఎస్సారెస్పీ కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు ఆర్థిక సాయం అందించాలని ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. రైతులు యారాల రాంరెడ్డి, ఆకుల వెంకటయ్య, పూలమ్మ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎస్సీలకే 'మీసేవ' కేటాయించాలని వినతి

చిలుకూరు : మండలంలోని గ్రామాల్లో కొత్త మీసేవా కేంద్రాలను సీఎస్సీ కేంద్రాలకే ఇవ్వాలని జిల్లాలోని సీఎస్సీ నిర్వాహకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తాడూరి లింగయ్య, కాసాని గోపి, భూక్యా ఉపేందర్, బెల్లంకొండ లక్ష్మణ్, మట్టపల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

కస్తూర్బాలో నాణ్యమైన విద్యను అందించాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల, జూలై 1 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో రూ.4.43 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, విద్యార్థినులకు జాగ్రత్తతో, ఒత్తిడిలేని విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీటీసీలు మార్త అనితకృష్ణమూర్తి, ముక్కాల అవిలమల్లు, ఎంఈఓ రాములునాయక్, ఎస్ఓ తేజశ్రీ, నాయకులు గుడ్ల వెంకన్న, రేట్నేని శ్రీనివాస్, పచ్చిపాల వెంకన్న, చామకూరి శ్రీనివాస్, పాక అమృతమల్లు, వల్లపు రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

నాగారం : మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన మల్లెపాక శ్రీనుకుమార్తె సాయిశ్రీజకు పై చదువుల నిమిత్తం సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.25వేలు ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట నాయకులు తొడుసు లింగయ్య, సుంకరి జనార్దన్, ఎంపీటీసీ ఏపూరి మంజుల, శ్రీనివాస్, వెంకన్న, యాదగిరి తదితరులున్నారు.

బురదమయంగా ఎర్రవరం ప్రధాన రోడ్డు

కోదాడ రూరల్, జూలై 1 : మండల పరిధిలోని ఎర్రవరం బాల ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణం బురదమయమైంది. వర్షాలు పడడంతో రోడ్డంతా చిత్తడిగా మారి భక్తులు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆలయం దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడంతో భక్తులు వేలల్లో వస్తున్నారు. ఆయల కమిటీ స్పందించి రోడ్డు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.

బురదమయంగా ఎర్రవరం ఆలయ ప్రధాన రహదారి

పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి : సీపీఐ

బొమ్మలరామారం : ఇందిరమ్మ పథకంలో ధరఖాస్తు చేసుకొన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశ్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, చిప్పల జయమ్మ, మైసయ్య, మీనయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని ధర్నా

భువనగిరి కలెక్టరేట్ : అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని బీజేపీ ఓబీసీ రజక జిల్లా కన్వీనర్ కొత్తపల్లి బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ లబ్ధిదారులు, అర్హులతో కలిసి ధర్నా చేపట్టారు.

అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి : ఎస్ఎఫ్ఐ

రామన్నపేట : విద్యార్థులు మండల కేంద్రానికి రావడానికి ఆర్టీసీ బస్సులు నడుపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు కోరారు. సోమవారం విద్యార్థులతో కలిసి సుభాశ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామానికీ బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి అన్ని గ్రామాలకు బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, గట్టు నరేశ్, శివ, మణిచందన్, ఆదిత్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల వైద్యాధికారిని సన్మానిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఘనంగా డాక్టర్స్ డే

కోదాడ టౌన్/ తిరుమలగిరి/ హుజూర్‌నగర్ రూరల్/ నేరేడుచర్ల జూలై 1 : డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం పలుచోట్ల వైద్యులను సన్మానించారు. తిరుమలగిరి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి మల్లెల వందనను సన్మానించి, కేక్ కట్ చేయించారు. సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, సుభద్ర, నర్సింహారెడ్డి తేజస్ ఉన్నారు.

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరిలో మండల వైద్యాధికారి పుష్పలతను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కోదాడ పట్టణంలోని వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ ఏటుకూరి రామారావులను ఎస్ఆర్ఎం పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి ఆధ్వర్యంలో సన్మానించారు. నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న పీహెచ్‌సీ డాక్టర్లు నాగిని, సౌమ్యశ్రీ, సీతామహాలక్ష్మి, శృతి, స్థానిక వైద్యులు ధర్మతేజ, సాయి, స్వప్న, చార్టెడ్ అకౌంటెంట్ సాయి, వనితను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జిలకర రామస్వామి, జిల్లా చైర్మన్ బట్టు మధు, జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితలున్నారు.

డాక్టర్స్ డే వేడుకలు..

రామన్నపేట, జూలై 1 : రామన్నపేట ప్రభుత్వ దవాఖానాలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరిండెంట్‌ను, వైద్యులను సిబ్బంది సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ శ్వేత ప్రియాంక, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు మాధవాచారి, లింగమల్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : పట్టణంలో కన్జూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పట్టణంలో ప్రముఖ వైద్యులైన డాక్టర్ కె.ప్రభాకర్, సౌజన్యను సత్కరించారు. కన్జూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముడావత్ అశోక్‌నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి సిద్దులు, పట్టణ అధ్యక్షుడు ఉపేందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలి : సీపీఎం

రామన్నపేట, జూలై 1 : మండల కేంద్రంలో మురికి నీటికి, వరద నీటికి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక సమస్యలపై నిర్వహించిన పోరు యాత్రలో భాగంగా సోమవారం విజయ దవాఖాన వద్ద, చిట్యాల – భువనగిరి రహదారిపై కెనరా బ్యాంక్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే వరద నీరు ఆగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ, ఆర్‌ఆండ్‌బీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు నరేందర్, ఆనంద్, హన్మంతు, సోములు, శ్రీనివాస్, లెనిన్, ఉదయ్ పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

నేరేడుచర్ల, జూలై 1 : మండలంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో సోమవారం నేరేడుచర్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతుభరోసా పథకం అమలు విధి విధానాలపై సంఘం సభ్యులు, రైతులతో ఏడీఏ సంధ్యారాణి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా పథకం 10 ఏకరాల సాగు భూమి కలిగిన రైతులకే వర్తించాల